సేవ్ గురుకుల్ ఉద్యమంలో భాగస్వాములు కావాలి



సీఎంకు పోస్టు కార్డును పోస్టు చేస్తున్న మాజీ సర్పంచ్ అబ్బసాని తదితరులు

ఘట్‌కేసర్, జనవరి 30: ఘట్‌కేసర్ గురుకుల్ విద్యా సంస్థకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు చేపట్టిన సేవ్ గురుకుల్ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదిగిరి యాదవ్ కోరారు. ఘట్‌కేసర్ పట్టణంలోని పోస్టాఫీసు వద్ద సేవ్ గురుకుల్ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పోస్టు ద్వారా మంత్రుల నుంచి ముఖ్యమంత్రి వరకు ఉత్తరాలను పంపించారు. రాష్ట్ర మంత్రులు, సీఎం రేవంత్ రెడ్డి స్పందించే వరకు నిరంతర ప్రక్రియగా ఈ కార్యక్రమానికి కొనసాగిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కంది ప్రేమ్ కుమార్, శివరాత్రి సురేష్, గోదా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నాయకులు ప్రజాసేవలోనే ఉండాలి

దమ్మాయిగూడ మాజీ కౌన్సిలర్ వసుపతి రమేష్ గౌడ్‌ను సత్కరిస్తున్న చీర్యాల్ ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 30: పదవికాలం పూర్తి అయినా నాయకుల ప్రజాసేవలోనే ఉండాలని చీర్యాల్ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ కౌన్సిలర్ వసుపతి రమేశ్‌గౌడ్‌ను గురువారం లక్ష్మీనారాయణ శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేండ్లు కౌన్సిలర్‌గా ఉన్న రమేశ్ గౌడ్ 13వ వార్డులో సీసీ రోడ్డు, అంతర్గత మురికి కాలువ పనులు పూర్తి చేశారని, కరోనా సమయంలో ప్రజలకు సేవలందించారని కొనియాడారు.

మేడ్చల్ కలెక్టరేట్: దమ్మాయిగూడలో గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

పీర్జాదిగూడలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన కార్పొరేషన్ మాజీ మేయర్ వెంకట్‌రెడ్డి

గౌతంనగర్‌లోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రాన్ని అందిస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రామయాదవ్,శ్రేణులు

గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ విఫలం

- గాంధీ విగ్రహాలకు బీఆర్ఎస్ నాయకుల వినతిపత్రాలు
- ప్రభుత్వానికి బుద్ధి ప్రసాదించాలని వేడుకోలు
- భారీ సంఖ్యలో పాల్గొన్న గులాబీ శ్రేణులు
- మహాత్మా గాంధీకి పూలమాల వేసి ఘనంగా నివాళి

జవహర్‌నగర్: మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో అరుంధతినగర్‌లో గాంధీ విగ్రహానికి వినతిప్రతం అందజేసిన బీఆర్ఎస్ శ్రేణులు

మేడ్చల్, జనవరి 30: కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. మహ్మాతాగాంధీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు గురువారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ మేడ్చల్, ఉప్పల్,మల్కాజిగిరి నియోజకవర్గాల వ్యాప్తంగా గాంధీ విగ్రహాలకు వినతిపత్రాలు సమర్పించారు. గాంధీకి నివాళులర్పించిన అనంతరం నిరసనలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలతో పాటు 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఏడాది గడిచిన హామీలు అమలు చేయకపోవడం చూస్తే ప్రభుత్వానికి సత్తా లేదని తేలిపోయిందని విమర్శించారు.ఇకనైనా ప్రభుత్వానికి చేతనైతే హామీలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

కీసర: గోధుమకుంటలో మహాత్ముడి విగ్రహానికి వినతిప్రతాన్ని సమర్పిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

మేడ్చల్: ఆరుగ్యారెంటీలను అమలు చేయాలని గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న మేడ్చల్ బీఆర్ఎస్ నేతలు

ఘట్‌కేసర్: అవుషాపూర్‌లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తదితరులు

శామీర్‌పేట: మజీద్‌పూర్‌లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సతీష్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు నర్సింహా రెడ్డి. మాజీ ప్రజాప్రతినిధులు

మేడ్చల్ కలెక్టరేట్: రాంపల్లిలో గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఘట్‌కేసర్: ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న బీఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్ తదితరులు

రాంగోపాల్‌పేట్ పోలీస్‌స్టేషన్ వద్ద అరెస్టు అయిన కార్పొరేటర్లు జెర్రిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్‌రెడ్డి, శాంతి సాయిజెన్‌శేఖర్, గీతాప్రవీణ్‌ముదిరాజ్ తదితరులు

ప్రశ్నించినందుకు అరెస్టు చేస్తారా?

మల్లాపూర్, జనవరి 30: ప్రజల కనీస అవసరాలైన పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్‌లాంటి కనీస అవసరాలు కూడా తీర్చడంలో ప్రభుత్వం విఫలమవుతోందని, వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరితే అరెస్టులు చేసి రాంగోపాల్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారని, ఈ దారుణాన్ని బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని మీర్‌పేట్ హెచ్‌బికాలనీ కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్ అన్నారు. గురువారం జీహెచ్ఎంసీ కౌన్సిల్‌హాలులో జరిగిన సమావేశం సందర్భంగా నగర అభివృద్ధిని పట్టించుకోని కాంగ్రెస్ పార్టీ పనితీరుపై ప్రశ్నించినందుకు కార్పొరేటర్లను అరెస్టు చేయడం దుర్మార్గమని ప్రభుదాస్ అన్నారు. ప్రజల కనీస అవసరాలు తీర్చలేని రాష్ట్రప్రభుత్వ పనితీరును ప్రశ్నించినందుకు వారిని అరెస్టు చేసి గొంతు నొక్కాలని చూస్తున్నారని ఆయన అన్నారు. అరెస్టు చేసినవారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాచారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్, గీతా ప్రవీణ్‌ముదిరాజ్ పాల్గొన్నారు.

కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్‌ను అరెస్టు చేసి బస్సులో తరలిస్తున్న పోలీసులు

పాలన చేతకాని ప్రభుత్వం

ఉప్పల్, జనవరి 30: పాలన చేతకాని ప్రభుత్వం ప్రశ్నించే వారిని అరెస్టు చేస్తున్నారని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. జీహెచ్ఎంసీ సమావేశంలో మాట్లాడకుండా గొంతు నొక్కడం మానుకోవాలన్నారు. కౌన్సిల్ సమావేశం నుంచి బలవంతంగా పంపించివేశారని తెలిపారు. అక్రమంగా అరెస్టు చేసి, రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించడం దారుణమన్నారు.

మేడ్చల్ కలెక్టరేట్: గాంధీ విగ్రహానికి వినతిపత్రాలు అందజేస్తున్న నాగారం బీఆర్ఎస్ నాయకులు

కంటోన్మెంట్ బోర్డు అధికారులతో సమావేశం

కంటోన్మెంట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్.వి.నంజుందేశ్వర, అధికారులతో సమావేశమైన ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

కాప్రా,జనవరి 30: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కంటోనెట్ బోర్డ్ అధ్యక్షుడు బ్రిగేడియర్ ఎన్.వి.నంజుందేశ్వరతో గురువారం స మావేశమయ్యారు. బొల్లారంలోని కార్యాలయంలో జరిగిన సమావేశంలో మిలిటరీ ఏరియాలో సమస్యలు, అభివృద్ధి, కంటోన్మెంట్ సర్వీస్ చార్జీలు, మౌలిక వసతులు, రోడ్ల విస్తరణ పనులు, డిఫెన్స్ లాండ్స్ బదిలీ ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.300కోట్లకు సంబంధించి, వాటి పనుల గురించి మాట్లాడారు. కొన్ని టెంపుల్స్‌లోకి ప్రవేశం ఇవ్వక పోవ డం, గుళ్లకు సంబంధించిన విషయాలపై చర్చించారు. ఎలివేటెడ్ కారిడార్‌లో భా గంగా మెట్రోను జూబ్లీ బస్‌స్టాండ్ నుంచి శామీర్‌పేట్ వరకు పొడిగింపు,అలాగే సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి మేడ్చల్ వరకు జరిగే పనులై అధికారులతో చర్చించినట్టు సమాచారం. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ సీఈఓ మధుకర్ నాయక్, కంటోన్మెంట్ బోర్డ్ మాజీ ఉపాధ్యక్షురాలు నర్మదా మల్లి కార్జున, ఇతర నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి సీఐటీయూ కృషి

డీఫోమ్ కట్ పరిశ్రమ వేతన ఒప్పందం సమావేశంలో పెరిగిన వేతనాన్ని సీఐటీయూ నాయకులకు అందజేస్తున్న కార్మికులు

చర్లపల్లి, జనవరి 30: కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సీఐటీయూ పనిచేస్తుందని సీఐటీయూ అధ్యక్షుడు శ్రీనివాసులు పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామికవాడలోని 3డీఫోమ్ కట్ పరిశ్రమలో సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికుల వేతన ఒప్పందం సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 29కార్మిక చట్టాలను సవరించి చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించ ఏప్రిల్ నుంచి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారని, కార్మికులు ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం వేతన ఒప్పందలో భాగంగా సంవత్సరం పెరిగిన వేతనాన్ని సీఐటీయూ పోరాట నిధికి కార్మికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి అదాం, నాయకులు కృష్ణారెడ్డి, సురేశ్, గోవింద్, ఎల్లారెడ్డి, మన్మధరావు, మహిపాల్‌రెడ్డిలతో పాటు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల అభివృద్ధే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌బీఐఏ ఏజీఎం లక్ష్మీశ్రావ్య

శామీర్‌పేట, జనవరి 30 : స్వయం సహాయక సంఘాల అభివృద్ధి చేయడమే లక్ష్యంగా బ్యాంకింగ్ వ్యవస్థ కృషి చేస్తుందని ఆర్‌బీఐఏ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, ఎల్ డీఎంసీ శివప్రసాద్ అన్నారు. మండలంలోని అలియాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం సెంట్రల్ బ్యాంక్ ఇండియా అలియాబాద్ బ్రాంచ్ మేనేజర్ లాల్‌సింగ్ స్వయం సహాయక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్ హెచ్‌జీ అభివృద్ధికి కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ముందుండి పని చేస్తున్నామన్నారు. సంఘాలను అభివృద్ధి చేయడానికి సభ్యులకు అవసరమైన శిక్షణతో పాటు స్వయం సహాయక సంఘాల అనుసంధానాలు, క్రమం తప్పకుండా అమలు చేయడం గురించి వివరించారు. పీఎంజేజేబీవై, జీఎంఎస్‌బీవై, సుకన్య సంపృద్ధి యోజన, విద్యా రుణాలు, మొదలైన వాటిపై ప్ర యోజనాలను, సైబర్ నేరాల నుంచి రక్షణ ఎల్‌డీఎం నొక్కి చెప్పారు. జిల్లాలోని వివోఏలు, సీసీ, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లతో పాటు 30 స్వయం సహాయక సంఘాల నుంచి దాదాపు 80 మందిసభ్యులు హాజరయ్యారు.

మహాత్మా గాంధీకి ఘన నివాళి

కలెక్టరేట్‌లో అమరవీరులకు మౌనంపాటిస్తున్న అధికారులు

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 30: మహాత్మాగాంధీ వర్ధంతి, అమర వీరుల స్మారక దినోత్సవాన్ని కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా అధికారులు, ఉద్యోగులు రెండు నిమిషాలు అమర వీరులకు మౌనం పాటించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పీర్జాదిగూడ, జనవరి 30: మరమ్మల వల్ల శుక్రవారం మధ్యాహ్నం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు మేడిపల్లి పీఅండ్‌టీకాలనీ ఫీడర్ పరిధిలో... కమలానగర్, విశ్వం విహార్ కాలనీ, పీఅండ్‌టీ కాలనీ, సుమారెసిడెన్సీ, గురు ఎన్ క్లేవ్, అయోద్య కాలనీ, భగత్‌సింగ్‌కాలనీ, బుద్ధానగర్ ఫీడర్ పరిధిలో.. సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు, మల్లికార్జున్‌నగర్, బుద్ధానగర్ కాలనీతో పాటు వరంగల్ జాతీయ ప్రధానరహదారిలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ ఏఈ హరినాథ్ తెలిపారు.

నేడు కొల్తూర్‌లో పొరహక్కుల దినోత్సవం

శామీర్‌పేట, జనవరి 30: పొరహక్కుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని తహసీల్దార్ వెంకటనర్సింహారెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం ప్రకటన విడుదల చేశారు. మూడుచింతలపల్లి మండలం కొల్తూర్ గ్రామంలో శుక్రవారం పొరహక్కుల దినోత్సవం నిర్వహిస్తామన్నారు.. ఈ కార్యక్రమాన్ని ప్రజలు, గ్రామస్తులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

అందుబాటులో టార్పాలిన్లు, యూరియా

కీసర, జనవరి 30: కీసర ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో రైతుల కోసం టార్పాలిన్లు, యూరియా అందుబాటు లో ఉన్నాయని ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ రామిడి ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు తీసుకొచ్చి కీసరలోని ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో సంప్రదించి తీసుకెళ్లాలని సూచించారు.

మహిళ ఆత్మహత్య

శామీర్‌పేట, జనవరి 30: ఓ మహిళ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. ఎస్ఐ హారిక కథనం ప్రకారం.. మండల పరిధి అలియాబాద్ గ్రామానికి చెందిన భీమిరెడ్డి నాగిరెడ్డి, భార్య పావని(25)కి ఇద్దరు సంతానం. గురువారం భర్త పనినిమిత్తం బయటకు వెళ్లాడు. పావని ఉరి వేసుకున్న విషయాన్ని భర్తతో పాటు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు శవపంచనామా నిర్వహించారు. ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాల వలనో ఉరి వేసుకుని మృతి చెందినట్లు బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

నూతన కమిటీ ఎన్నిక

ఉప్పల్, జనవరి 30: భారత రాష్ట్ర కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సీహెచ్.శ్రీనివాస్ యాదవ్ నియమితులయ్యారు. ఈమేరకు బీఆర్ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబు యాదవ్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. యంగ్‌మెన్స్ 7 సీటర్ ఆటో యూనియన్ అధ్యక్షుడిగా 25 సంవత్సరాలుగా పనిచేస్తున్న శ్రీనివాస్ యాదవ్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్‌ను బలోపేతం చేస్తూ, కార్మిక సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. నాపై నమ్మకంతో వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించడంపై కృతజ్ఞతలు తెలిపారు. శ్రామికుల పక్షాన నిరంతర పోరాటం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పి.నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు నిరంజన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పరుశురామ్ యాదవ్ పాల్గొన్నారు.

నియామకపత్రం అందజేస్తున్న బీఆర్‌టీయూ నేతలు

చెరువులో మృతదేహం లభ్యం

శామీర్‌పేట, జనవరి 30: చెరువులో ఓ వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం వెలుగు చూసింది. అలియాబాద్‌లోని పిస్తాహౌస్ వెనుక చెరువులో మగ వ్యక్తి మృతదేహం గుర్తించిన స్థానికులు పోలీసులు సమాచారం ఇవ్వగా వారు అక్కడకు చేరుకొన్నారు.మృతదేహాన్ని బయటకు తీయగా అలియాబాద్‌కు చెందిన కొంగ బాలనర్సింహ(66)గా గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

సీఎంఆర్‌సెట్‌లో ముగిసిన వర్క్‌షాపు

కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు

మేడ్చల్, జనవరి 30: పుస్తక పరిజ్ఞానానికి అనుబంధంగా ఉండే నూతన సాంకేతిక పరిజ్ఞానంపై దృష్టిసారించాలని సీఎంఆర్ కార్యదర్శి గోపాల్ రెడ్డి అన్నారు. గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కడ్లకోయలోని సీఎంఆర్‌సెట్‌లో డిజిటల్ సిస్టం డిజైన్ యూజింగ్ క్యాడెన్స్ టూల్స్ అనే అంశంపై నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్‌షాపు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈసీఈ విద్యార్థులకు కొత్తగా వచ్చిన వీఎల్ఎస్ఐ టెక్నాలజీ వరం లాటిందని అన్నారు. ఈ టెక్నాలజీపై పట్టు సాధించేందుకు 4 రోజుల పాటు నిర్వహించిన వర్క్ షాపు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణతో పొందిన పరిజ్ఞానాన్ని భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలకు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఎంఆర్ సెట్ డెరెక్టర్ వీ.ఏ. నారాయణ, ప్రిన్సిపాల్ శేషు కుమార్, ఈసీఈ హెడ్ రవింద్ర బాబు, జేఎన్‌టీయూహెచ్ కో-ఆర్డినేటర్ సత్య సావిత్రి,కో-ఆర్డినేటర్ నాగరాజు నాయక్, శిక్షకుడు సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

10 నుంచి సెల్ట్ తరగతులు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30:ఓయూ ఇంజినీరింగ్ కళాశాలలోని సెంటర్ ఫర్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ ట్రైనింగ్ (సెల్ట్)లో వచ్చే నెల 10వ తేదీ నుంచి తరగతులను నిర్వహించనున్నట్లు సెల్ట్ డైరెక్టర్ ప్రొఫెసర్ సవిన్ సౌడ ఒక ప్రకటనలో తెలిపారు. 'ఎ సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్ స్కిల్స్ అండ్ పర్సనాలిటీ డెవలప్‌మెంట్' పేరుతో నిర్వహించే రెండు నెలల కోర్సుకు ప్రతిరోజూ ఉదయం ఆరున్నర గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక బ్యాచ్‌ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు వచ్చే నెల 8వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. వివరాలకు 79899 03001, 9849 7 52655 నంబర్లలో సంప్రదించాలన్నారు.

పరీక్షల ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 30: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు.

బీసీటీసీఏ, బీహెచ్ఎంసీటీ కోర్సుల ఆరో సెమిస్టర్ మేకప్, పీజీ డిప్లొమా ఇన్ యోగా, దూరవిద్య ఎంసీఏ మొదటి, మూడో సెమిస్టర్, పీజీడీసీఏ మొదటి, రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలతో పాటు డేటా సైన్స్ కోర్సు పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania .ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

ప్రభుత్వ స్థలాలు కబ్జా చేస్తే కఠిన చర్యలు

ఇందిరాగృహ కల్ప కాలనీకి అనుకొని చేపట్టిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న దృశ్యం

చర్లపల్లి, జనవరి 30 : కాప్రా మండలం పరిధిలోని ప్రభుత్వ స్థలాలను కబ్జాలు చేసి నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని కాప్రా మండలం తహసీల్దార్ సుచరిత పేర్కొన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఇందిరాగృహ కల్ప కాలనీ అనుకొని చేపట్టిన అక్రమ నిర్మాణాలను ఆమె గురువారం తొలగింపచేశారు. అనంతరం కబ్జాదారుల ఉన్న స్థలాలను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సీసీఎస్ అధ్యక్షుడు పద్మారెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు దూరం

మేడ్చల్, జనవరి 30: రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చునని ట్రాఫిక్ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ గౌడవెల్లి పరిధిలో ఉన్న హితం ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ అరవింద్, ఆర్మీ అధికారి కల్నల్ సుబ్రమణ్యం, రవి, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ వెంకట్ రెడ్డి